సిద్దిపేట
నమస్తే తెలంగాణ
ఆదివారం 28 ఏప్రిల్ 2024
SUNDAY, APRIL 28, 2024

స్థానిక నాయకులతో మాజీ మంత్రి హరీశ్‌రావు

ప్రజలను చల్లగా చూడాలి

సిద్దిపేటరూరల్, ఏప్రిల్ 27: చిన్నగుండవెల్లి మహంకాళి అమ్మవారిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు దర్శించుకున్నారు. శనివారం దేవాలయ వార్షికోత్సవంలో భాగంగా అమ్మవారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానికులతో కలిసి కాసేపు మాట్లాడారు. ప్రజలను చల్లగా చూడాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. మాజీ మంత్రి వెంట సుడా మాజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు రామచందర్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

దుర్గామాత వార్షికోత్సవంలో పాల్గొన్న హరీశ్‌రావు

నంగునూరు, ఏప్రిల్ 27: మండలంలోని అక్కెనపల్లిలో శనివారం దుర్గాదేవి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ కమిటీ చైర్మన్ సిలివేరు కృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే హరీశ్‌రావుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు జాప శ్రీకాంత్‌రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, కోల రమేశ్‌గౌడ్, కృష్ణారెడ్డి, నాగేందర్, ఆలయ కమిటీ సలహాదారులు గుర్రం నారాయణ, బాబు, యాదగిరి పాల్గొన్నారు.

గజ్వేల్‌లో బీఆర్‌ఎస్ జెండావిష్కరణ

గజ్వేల్: కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, ఏప్రిల్ 27: బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ జెండాను పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా ఆవిష్కరించారు. పార్టీ ఏర్పాటై 24 ఏండ్లు కావడంతో బీఆర్‌ఎస్ శ్రేణులు ఉత్సాహంతో జెండా విష్కరణలో పాల్గొన్నారు. జై తెలంగాణ... జై కేసీఆర్ నినాదాలతో మార్మోగింది. అంతకుముందు తెలంగాణతల్లికి పూలమాల వేశారు. అనంతరం కార్యకర్తలు మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు రాధాకృష్ణశర్మ, కేశిరెడ్డి నర్సింహారెడ్డి, లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, రజిత, బాలమణి, శ్రీనివాస్, నాయకులు జఫర్ ఖాన్,ఆకుల దేవేందర్, కృష్ణారెడ్డి, గుంటుక రాజు, కిషన్‌రెడ్డి, రవీందర్, కనకయ్య, హైదర్‌పటేల్, శ్రీధర్, స్వామిచారి, కరీం, ఆర్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

మద్రిముచ్చాలలో బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న చదరుపల్లి నర్సింగరావు

ఘనంగా బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం

కొమురవెల్లి, ఏప్రిల్ 27: బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం కొమురవెల్లి మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలంలోని మద్రిముచ్చాలలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చదరుపల్లి నర్సింగరావు బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ తలారి కీర్తనాకిషన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బీఆర్‌ఎస్ పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో బొడిగం కృష్ణారెడ్డి, తలారి యాదయ్య, నర్సింహారెడ్డి, సిద్ధి మల్లారెడ్డి, రవీందర్, వంశీ, బాలకిషన్, కార్తీక్ పాల్గొన్నారు.

చేర్యాల సీఐ, ఎస్సైపై ఫిర్యాదు

చేర్యాల, ఏప్రిల్ 27: కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న చేర్యాల సీఐ శ్రీను, ఎస్సై దామోదర్‌పై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి చెప్పారు. శనివారం సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఐ, ఎస్సైలు రాజకీయాలకతీతంగా పనిచేయాలి కానీ కాంగ్రెస్ పార్టీకి కొమ్ము కాయడం సరికాదన్నారు. గతనెల 20న కొమురవెల్లి దేవస్థానం ఆవరణలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతాప్‌రెడ్డి, చైర్మన్ పి.లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహదేవుని శ్రీనివాస్ ఎలాంటి అనుమతు లు లేకుండా సభ నిర్వహించారని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా కేసు కాకుండా చేశారని ఆరోపించారు. నాయకులు సత్తిరెడ్డి, శశిధర్, భాస్కర్, వెంకట్‌మావో, యాదగిరి, రవికుమార్, నాగరాజు, కృష్ణారెడ్డి, అరుణ్‌కుమార్, ప్రశాంత్, శారద పాల్గొన్నారు.

సీపీఎం నాయకుల ప్రచారం

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 27: మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లో సీపీఎం నాయకులు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాళ్లబండి శశిధర్, సీపీఎం మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యుడు చొప్పరి రవికుమార్, మండల కమిటీ సభ్యుడు నారదాసు కనకయ్య పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి.. సల్లంగచూడు

వర్గల్, ఏప్రిల్ 27: మండలంలోని నెంటూర్‌లో పెద్దతల్లి చతుర్ధి వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారి కల్యాణం, బోనాల ఊరేగింపు నిర్వహించారు. బీఆర్‌ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు కొట్టాల యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామకమిటీ అధ్యక్షుడు కనకరాజు, ఆలయ కమిటీ అధ్యక్షుడు కిచ్చుగారి రమేశ్, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నెంటూర్ పెద్దమ్మతల్లిని దర్శించుకున్న వెంకట్రామిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి

ఇంటర్ విద్యార్థినికి సన్మానం

గజ్వేల్, ఏప్రిల్ 27: ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 468 మార్కులతో స్టేట్ మొదటి ర్యాంకు సాధించిన మండలంలోని శ్రీగిరిపల్లి గ్రామానికి చెందిన కాసుల ప్రజ్వలితరెడ్డిని శనివారం వారింట్లో శాలువాతో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన స్టేట్ మొదటి ర్యాంకు సాధించిన ప్రజ్వలతరెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్ వెంకటేశంగౌడ్, మాజీ సర్పంచ్ చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజ్వలితరెడ్డిని సన్మానిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

420 హామీలు గాలి మాటలే

గజ్వేల్: శ్రీగిరిపల్లిలో వృద్ధులను ఓటు అడుగుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాదాసు శ్రీనివాస్

హుస్నాబాద్: జైతెలంగాణ, జైకేసీఆర్ నినాదాలు చేస్తున్న సతీశ్‌కుమార్, నాయకులు

వర్గల్: నాచారంలో ఎన్నికల ప్రచార పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న ప్రతాప్‌రెడ్డి

- **ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

గజ్వేల్, ఏప్రిల్ 27: అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన 420 హామీ లు గాలిమాటలేనని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని శ్రీగిరిపల్లి శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శ్రీగిరిపల్లి, కొనాపూర్, దాతర్‌పల్లి గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఏఎంసీ చైర్మన్ మాజీ మాదాసు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మధు, ప్యాక్స్ చైర్మన్ వెంకటేశంగౌడ్, వైస్ ఎంపీపీ కృష్ణాగౌడ్, మండల సమన్వయ కమిటీ సభ్యులు చంద్రమోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, రవీందర్‌రావు, రాజిరెడ్డి, నాగిరెడ్డి, రఘుపతిరెడ్డి, ఎల్లయ్య, ఎంపీటీసీలు ఆంజనేయులు, జ్యోతిస్వామి, నాయకులు లక్ష్మణ్, రమేశ్‌గౌడ్, నర్సింహులు, భాస్కర్, శివకుమార్, అశోక్, కుమార్‌గౌడ్, యాదగిరి, తిరుపతి పాల్గొన్నారు.

అభివృద్ధిని వివరించాలి

హుస్నాబాద్, ఏప్రిల్ 27: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసేలా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. కోహెడ మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో శనిగరం, తంగళ్లపల్లి, గుండారెడ్డిపల్లి, బస్వాపూర్, ఆరెపల్లి, పోరెడ్డిపల్లి, నాగసముద్రాల, బత్తులవానిపల్లి, రామచంద్రాపూర్, ఎర్రగుంటపల్లి గ్రామాల బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ గ్రామీణ ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, నాయకులు పెరుగు నరేందర్‌రెడ్డి, ఆవుల మహేందర్, సురేశ్, వంశీధర్‌రెడ్డి, ఆయా గ్రామాల బూత్‌కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పాలి

వర్గల్, ఏప్రిల్ 27: మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. వర్గల్ మండలం నాచారంగుట్టలో లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులతో కలిసి బీఆర్‌ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జడ్పీటీసీ బాలమల్లు, ఎంపీపీ లతారమేశ్‌గౌడ్, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు యాదగిరిగౌడ్, మల్లారెడ్డిపల్లి జయపాల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పోచయ్య, ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, ట్రస్టు బోర్డు మాజీ సభ్యుడు లచ్చగౌని రాములుగౌడ్, మాజీ ఎంపీటీసీ జయరాములుగౌడ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

హుస్నాబాద్‌టౌన్, ఏప్రిల్ 27: బీఆర్‌ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న కోరారు. పట్టణంలోని 11వ వార్డులో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మున్సిప ల్ వైస్‌చైర్‌పర్సన్ అనిత, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్, మాజీ ఎంపీపీ వెంకట్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ సుధాకర్, కౌన్సిలర్లు భాగ్యారెడ్డి, రవి, సుప్రజ, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్, మాజీ కౌన్సిలర్ ప్రతిభ, బీఆర్‌ఎస్ నాయకులు రవీందర్‌గౌడ్, రవీందర్, మల్లికార్జున్‌రెడ్డి, నవీన్, లక్ష్మణ్‌నాయక్, రాజయ్య, చిరంజీవి, విజయభాస్కర్, సదానందం, భూపతిరెడ్డి, కొమురయ్య, రాజేశ్, జగ్జీవన్, నవీన్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

మర్కూక్, ఏప్రిల్ 27: పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండలఅధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపీపీ పాండుగౌడ్, జడ్పీటీసీ మంగమ్మారామచంద్రం, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృష్ణయాదవ్ కోరారు. మండలంలోని శివారువెంకటాపూర్‌లో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కనకయ్య, రామదాస్‌గౌడ్, నరేశ్, కనకయ్య, సంతోష్‌రెడ్డి, పత్తిబాబు,అశోక్, స్వామి, మల్లేశ్, జయరామ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కే మద్దతు

నంగునూరు, ఏప్రిల్ 27: బీఆర్‌ఎస్ హయాంలోనే ముదిరాజ్‌లకు మేలు జరిగిందని ముదిరాజ్ సంఘం మండల నేత శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని కొండంరాజుపల్లిలో ముదిరాజ్ కులస్తులతో సమావేశమయ్యారు. మెదక్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతు ప్రకటించారు. సత్తయ్య, చంద్రం, రవి, ప్రశాంత్, తిరుపతి, నాగరాజు పాల్గొన్నారు.

నంగునూరు: బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్న ముదిరాజ్‌లు

హుస్నాబాద్‌లో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని ఓటర్లను కోరుతున్న ఆకుల రజితావెంకన్న తదితరులు

మర్కూక్: శివారువెంకటాపూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఆరు గ్యారెంటీలు ఉత్తవే..

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

- **మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

బెజ్జంకి, ఏప్రిల్ 27: అసెంబ్లీ ఎన్నికల్లో అసత్య ప్రచారం చేసి గద్దెఎక్కిన మాదిరిగానే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలువాలని చూస్తున్నదని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బెజ్జంకిలో శుక్రవారం కాంగ్రెస్ నాయకుల ప్రచారం సందర్భంగా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు చెప్పారు. పార్లమెంట్ పరిధిలో ఎన్ని మండలాలు ఉన్నయో తెలియని, కనీస అవగాహన లేని వ్యక్తిని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేశారని, గతంలో బీజేపీ నుంచి ఎంపీగా గెలిచిన బండి సంజయ్ పార్లమెంట్ పరిధిలో ఏ పని చేయలేదని ఆరోపించారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌ను ఎంపీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు. స్థాయి లేని కాంగ్రెస్ నాయకుడు మాజీ మంత్రి హరీశ్‌రావుపై మాట్లాడటం సమంజసం కాదన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ సహకారంతో బెజ్జంకి మండలాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసుకున్నామన్నారు. సమావేశంలో ఎంపీపీ లింగాల నిర్మల, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, రాజయ్య, మల్లేశం, నరేశ్, మహేందర్‌రెడ్డి, బాలనర్సు, మోహన్, శేఖర్‌బాబు, రమేశ్, తిరుపతి,సుదర్శన్, సతీశ్ పాల్గొన్నారు.

ర్యాంకర్‌కు సన్మానం

కొండపాక(కుకునూరుపల్లి), ఏప్రిల్ 27: ఐఏఎస్‌కు ఎంపికైన కొండపాక మండల కేంద్రానికి చెందిన బుద్ధి అఖిల్‌యాదవ్‌ను శనివారం ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి సన్మానించారు. ఇంద్రసేనారెడ్డి, రామచంద్రారెడ్డి, వరప్రసాద్, పీఆర్టీయూ నాయకులు వెంకటరమణ, తిరుపతి పాల్గొన్నారు.

అఖిల్‌యాదవ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి

తనిఖీల్లో నగదు పట్టివేత

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 27: మద్దూరు మండలంలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీ చేపడుతున్నారు. మద్దూరు ఎస్సై షేక్ యూనూస్‌అహ్మద్ మాట్లాడుతూ సిద్దిపేట కమిషనర్ ఆదేశాల మేరకు అనుమానిత వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో శుక్రవారం రాత్రి రేబర్తి గ్రామ శివారులో చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామానికి చెందిన పోలెబోయిన సత్యనారాయణ వద్ద రూ.1,01,650 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శనివారం మద్దూరు మండల కేంద్రంలోని ఈద్గా వద్ద జనగామ జిల్లా నర్మెట మండలం మచ్చుపహడ్ గ్రామానికి చెందిన బానోత్ నవీన్ వద్ద రూ.74,700ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్సై జగదీశ్వర్, కానిస్టేబుళ్లు ఉన్నారు.

సిద్దిపేటలో..

సిద్దిపేట, ఏప్రిల్ 27: సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారని సీపీ అనురాధ తెలిపారు. తనిఖీలో రూ. 43,72,410 నగదు, 139.19 గ్రాముల బంగారు ఆభరణాలు, 25 తులాల బంగారు ఆభరణాల విలువ రూ. 26,550,06లు, 12 కాటన్ల బీర్లు, ఆరు విస్కీ క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

రూ.3,52,300 నగదు సీజ్

మిరుదొడ్డి, ఏప్రిల్ 27: ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకువెళ్తున్న నగదును పట్టుకొని సీజ్ చేసినట్టు మిరుదొడ్డి ఎస్సై బి.పరశురాములు తెలిపారు. చెప్యాల క్రాస్ రోడ్డులో శనివారం వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో దౌల్తాబాద్ మండలం నర్సంపేట గ్రామానికి చెందిన మానేగల్ల రాజు నుంచి రూ. 54,800, మల్లేశంపల్లికి చెందిన పుర్ర యాదయ్య నుంచి రూ. 92,900, మర్కూక్‌కు చెందిన బొమ్మ బీరయ్య నుంచి రూ.2,04,600, మొత్తం కలిపి రూ. 3,52,300 నగదు సీజ్ చేసినట్లు తెలిపారు.

చేర్యాలలో..

చేర్యాల, ఏప్రిల్ 27 : జనగామ, సిద్దిపేట జాతీయ రహదారి పక్కన కొమురవెల్లి స్వాగత తోరణం వద్ద కొమురవెల్లి ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో శనివారం పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీలో రూ. 65వేలు పట్టుకున్నారు. చేర్యాల పట్టణానికి చెందిన నగేశ్ కారు నుంచి ఎలాంటి ఆధారాలు లేని రూ. 65వేలను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

గజ్వేల్, ఏప్రిల్ 27: పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని లోక్‌సభ ఎన్నికల మెదక్ పార్లమెంట్ వ్యయ పరిశీలకుడు సునీల్‌కుమార్ అన్నారు. శనివారం గజ్వేల్ పరిధిలోని వంటిమామిడి, జగదేవ్‌పూర్, బేగంపేట, మెదక్ జిల్లా కాళ్లకల్ ఎస్‌ఎస్‌టీ చెక్‌పోస్టులను ఆయన తనిఖీ చేశారు. అనంతరం గజ్వేల్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల నిఘా బృందాలతో సమావేశం నిర్వహించారు. ఆయన వెంట గజ్వేల్ ఆర్డీవో బన్సీలాల్ ఉన్నారు.

వైస్ ప్రెసిడెంట్‌కు సన్మానం

కొండపాక(కుకునూరుపల్లి), ఏప్రిల్ 27: తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణాకుమార్‌రెడ్డిని కొండపాక ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు పిడిశెట్టి శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ అజార్ ఆధ్వర్యంలో శనివారం కొండపాక మండలంలోని దుద్దెడలో సన్మానించారు. సభ్యులు రాజు, అంజి, కరుణాకర్, మధు పాల్గొన్నారు.

బీజేపీ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి

హుస్నాబాద్, ఏప్రిల్ 27: కేంద్రంలో పదేండ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం హుస్నాబాద్‌లోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 29న హుస్నాబాద్‌లో భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జేఏసీ కోఆర్డినేటర్లు వీరన్నయాదవ్, సారయ్య, నాయకులు కేడం లింగమూర్తి, మల్లేశ్, కొమురయ్య, దండి లక్ష్మి, ప్రకాశ్, ఫ్రాన్సిస్, లక్ష్మణ్‌గౌడ్, సంజీవరెడ్డి, రాజ్‌కుమార్, సమ్మయ్య, సుదర్శన్, రాజగోపాల్‌రావు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కే ముదిరాజ్‌ల మద్దతు

జగదేవ్‌పూర్, ఏప్రిల్ 27: ముదిరాజ్‌లంతా బీఆర్‌ఎస్ వెంటే ఉన్నారని, మెదక్ ఎంపీ అభ్యర్థిగా వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, లీగల్ సెల్ కార్యదర్శి కొట్టాల యాదగిరి అన్నారు. శనివారం జగదవేపూర్‌లో ముదిరాజ్ సంఘం నేతలతో ఆయన సమావేశమయ్యారు. వెంకట్రామిరెడ్డిని గెలిపించేందుకు గ్రామాల్లో ముదిరాజ్‌లంతా ఏకగ్రీవ తీర్మానాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ముదిరాజ్ నాయకులు సత్యం, రవి, రాజు, చంద్రం, నర్సింహులు, చందు, భాస్కర్, కరుణాకర్, స్వామి, రమేశ్, మహేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కొట్టాల యాదగిరి

అదనపు కలెక్టర్ సమక్షంలో శిశువు దత్తత

సిద్దిపేట, ఏప్రిల్ 27: పిల్లలు లేని వారు పిల్లలను దత్తత తీసుకోవాలనుకుంటే జిల్లాలోని శిశుగృహబాలల పరిరక్షణ విభాగం ద్వారా అధికారికంగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ గరీమాఅగర్వాల్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆరు నెలల వయస్సు గల పాపను పశ్చిమబెంగాల్ చెందిన దంపతులకు ఆమె అధికారికంగా దత్తత ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సావిత్రి, బాలరక్షా భవన్ కోఆర్డినేటర్ మమత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము, మేనేజర్ ఝాన్సీ, సంరక్షణ అధికారి రాము పాల్గొన్నారు

వైభవంగా దుర్గమ్మ పండుగ

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 27: మద్దూరు మండలంలోని లద్నూర్‌లో దుర్గమ్మ పండుగను వైభవంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం డప్పుచప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య మహిళలు బోనాలను ఊరేగింపుగా దుర్గమ్మ ఆలయం వరకు తీసుకువెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. పీఏసీఎస్ వైస్‌చైర్మన్ రాజిరెడ్డి, ఎంపీటీసీ సమ్మయ్య, మాజీ సర్పంచ్ సుదర్శన్, దుర్గమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అన్నోజు కనకాచారి, ప్రధాన కార్యదర్శి ఇర్రి భూపాల్‌రెడ్డి, సలహాదారులు బొడుగం మహేందర్‌రెడ్డి, అబ్బర్ల వెంకట నర్సయ్య, దండు సోమయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లద్నూర్‌లో దుర్గమ్మకు బోనాలు తీసుకువెళ్తున్న మహిళలు

బాధిత కుటుంబానికి పరామర్శ

హుస్నాబాద్, ఏప్రిల్ 27: కోహెడ మండలం తీగలకుంటపల్లికి చెందిన ఇట్టిరెడ్డి కృష్ణారెడ్డి ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబీకులను మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ శనివారం పరామర్శించారు. కృష్ణారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్‌రెడ్డి ఉన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం

దుబ్బాక, ఏప్రిల్ 27: మెదక్ పార్లమెంట్‌లో గులాబీ జెండాఎగరడం ఖాయమని దుబ్బాక జడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం దుబ్బాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో బీఆర్‌ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, కిషన్‌రెడ్డి, నారాగౌడ్, నాగభూషణం, కృష్ణంరాజు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

మిరుదొడ్డి, ఏప్రిల్ 27: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని డీజీఎం బాలకృష్ణ సూచించారు. ఐకేపీ ఆధ్వర్యంలో అల్వాలలో కొనసాగుతున్న కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఐకేపీ సీసీ, సిబ్బంది పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఏప్రిల్ 27: అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన అక్బర్‌పేట-భూంపల్లి మండలంలో శనివారం చోటు చేసుకుంది. భూంపల్లి ఎస్సై రవికాంతారావు తెలిపిన వివరాల ప్రకారం.. వీరారెడ్డిపల్లి శివారులో మహ్మద్ రెహమాన్, బాలకృష్ణ కలిసి ఆటోలో ఏడు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న క్రమంలో పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా డంపు చేసిన మరో నాలుగు క్వింటాళ్ల బియ్యాన్ని సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ అధికారులు, భూంపల్లి పోలీసులు పట్టుకున్నారు.

వర్క్‌షాపులు పరిశోధనలకు పునాది

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 27: ఉత్తమ పరిశోధనలకు వర్క్‌షాపులు పునాది లాంటివని స్పింకో బయోటిక్ మేనేజర్ కృష్ణన్ అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్వాన్స్ క్రొమాటోగ్రఫీ పద్ధతులపై రెండు రోజుల కార్యశాల శనివారం ముగిసింది. అధ్యాపకులు కిషన్, ఆంజనేయులు, రవికుమార్, సుమలత, శ్యామ్ సుందర్, సలీంపాషా, రవికుమార్, మధుసూదన్, అయోధ్యరెడ్డి పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో గర్భిణి ప్రసవం

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్27: పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణిని దవాఖానకు తరలిస్తున్న క్రమంలో అంబులెన్స్‌లోనే ప్రసవించింది. ఈ సంఘటన ధూళిమిట్ట మండలంలోని జాలపల్లిలో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పోతిరెడ్డి శ్వేత అనే గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో 108లో చేర్యాల సర్కారు దవాఖానకు తరలిస్తుండగా, పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. 108 ఈఎంటీ రమేశ్, పైలట్ యాదయ్య తల్లీబిడ్డలను చేర్యాల దవాఖానకు తీసుకువెళ్లారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

కొండపాక(కుకునూరుపల్లి), ఏప్రిల్ 27: వేసవిలో ఆయిల్‌పామ్ మొక్కలపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యానవన అధికారి పండరి అన్నారు. శనివారం కొండపాక మండలంలోని బందారంలో వెంకట్‌రెడ్డికి చెందిన ఆయిల్ పామ్ మొక్కలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏవో ప్రియదర్శిని, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ అధికారి హరీశ్, ఆయిల్‌ఫెడ్ ప్లాంట్ మానిటర్ అధికారి విజయ్ పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

మర్కూక్, ఏప్రిల్ 27: ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన అధికారి సువర్ణ అన్నారు. శనివారం మండలంలోని ఎర్రవల్లిలో సుధాకర్‌రెడ్డి ఆయిల్‌పామ్ క్షేత్రంలో రైతులకు అవగాహన కల్పించారు. ఏవో నాగేందర్‌రెడ్డి, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

మే డేను విజయవంతం చేయాలి

తొగుట, ఏప్రిల్ 27: సిద్దిపేటలో నిర్వహించే మే డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రం కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్వాల కృష్ణగౌడ్, ఆకుల ప్రశాంత్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

చేర్యాల, ఏప్రిల్ 27: మండలంలోని ముస్త్యాల గ్రామ పంచాయతీలో కారోబార్‌గా సేవలందిస్తున్న చింతల కిష్టయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తుడు, ఎన్‌ఆర్‌ఐ అమరేందర్‌రెడ్డి రూ.10వేలు మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి ద్వారా అతడి కుటుంబ సభ్యులకు శనివారం అందజేయించారు. గిరిధర్, రాములు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, చంద్రమౌళి, శ్రీధర్ పాల్గొన్నారు.